APEPDCL
E D
ఏపీఈపీడీసీఎల్

**Eastern Power**
**Distribution Company of A.P. Ltd**
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
(An ISO 9001-2008 Certified Company)

Corporate Communication W ing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110  Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com




## పత్రికాప్రకటన

# విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్‌ద్వారా చెల్లించండి... సమయాన్ని ఆదాచేసుకోండి




విశాఖపట్నం,ఫిబ్రవరి 7: విద్యుత్ బిల్లులు చెల్లించడానికి గంటల కొలది వరుసల్లో నిలబడుతున్నారా...ఎంతో విలువైన సమయాన్ని వెచ్చిస్తున్నారా... బిల్లుల చెల్లింపు కేంద్రానికి వెల్లడానికి విలువైన ఇంధనాన్ని ఖర్చుచేస్తునానరా అయితే ఇక వాటికి స్వస్తిపలకండి. విద్యుత్ బిల్లులు చెల్లించడం ఇక చిటెకలో పని. ఇంటర్‌నెట్ వినియోగించడం వచ్చిఉండి క్రెడిట్ లేదా డెబిట్ కార్డు కలిగినా ఏదైనా బ్యాంకులో నెట్‌బ్యాంకింగా సౌకర్యం ఉన్నా చాలు మీ బిల్లులు ఆన్‌లైన్‌ద్వారానే చెల్లించవచ్చు. చెల్లించిన బిల్లుకు రశీదు పొందడంతో పాటు ...మీరు గత ఆరునెలలనుంచి ఎంతబిల్లులు చెల్లిస్తున్నారు...ఎక్కడ ఎక్కడ చెల్లిస్తున్నారు తదితర వివరాలను తెలుసుకోవచ్చు.మీరు చేయాల్సింది **www.apeasternpower.com** సందర్శించి పేబిల్ ఆన్‌లైన్ విభాగాన్ని క్లిక్‌చేయాల్సిందే. ప్రస్తుతం ఇ-సేవా కేంద్రాల బందుతో ఇబ్బందులు పడుతున్న వినియోదగారులు ఈ అత్యాదునిక ఆన్‌లైన్ విధానంద్వారా బిల్లులు చెల్లించుకోవాలని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ అహ్మాద్ నదీమ్ కోరారు. ఈమేరకు ఆయన విశాఖపట్నంలోని కార్పొరేట్ కార్యాలయంనుంచి ఒక ప్రకటన విడుదలచేశారు. విద్యుత్ వినియోగదారులు ఆన్‌లైన్ విధానంతో విలువైన సమయాన్ని ,ఇంధన ఖర్చులను పొదుపుచేసుకొవచ్చని ఆయన సూచించారు. ఆన్‌లైన్‌లో విద్యుత్ బిల్లులు చెల్లించడానికి సులభంగా నమోదుచేసుకోవచ్చని తెలిపారు.నమోదుచేసుకున్నవారికి వారు ఎంచుకున్న యూజర్‌నేమ్‌తో పాటు పాస్‌వర్డ్ పెట్టుకోవచ్చని తెలిపారు. ఈ లాగిన్‌లో నయోదుచేసుకున్న వినియోగదారులు వారి పూర్తి వివరాలు బిల్లులు చెల్లించిన జాబితా వారికి ఉన్న ఇతర కనెక్షన్ల వివరాలు నమోదుచేసుకుని బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు. బిల్లులు చెల్లించడానికి ప్రత్యేకంగా సంస్థకు ఎలాంటి చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని అయితే బ్యాంకింగ్‌సేవలు వినియోగించుకున్నందుకు గాను ఆరు రూపాయల సర్వీసు చార్జీని వసూలుచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.సర్వీసు చార్జీ ఇతర నెట్ చెల్లింపులుతో పోల్చితే చాల తక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ విధానంలో అడ్వాన్సు బిల్లులను చెల్లించవచ్చని ఆయన తెలిపారు. ఇల్లువిడిచి ఇతర ప్రాంతాలకు వెల్లిన వారు తమ బిల్లులను ముందుగానే అంచనావేసుకుని చెల్లించవచ్చని అలాంటప్పుడు ఫీజులు తొలగించడం వంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. ఈ విధానంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీటీ బ్యాంక్, ఇండియన్ వావర్‌సీస్ బ్యాంక్, లక్ష్మీ విలాస్ బ్యాంక్ తదితర డెబిట్,క్రెడిట్,కార్డులు, మరో 45 జాతీయ ,ప్రేవేట్ బ్యాంకుల్లో నెట్ బ్యాంకింగ్ సదుపాయం ఉన్నవారు సక్రమంగా బిల్లులు పేచేయడచ్చని ఆయన తెలిపారు.

గత ఏడాది డిసెంబరు నెల ఆకరువరకు 2663 మంది వినియోగదారులు ప్రతినెల తమ బిల్లులను ఆన్‌లైన్‌ద్వారా చెల్లిస్తున్నారని వారిద్వారా 15.33 లక్షల రూపాయలు వసూలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ విధానంలో బిల్లులు చెల్లించడానికి 8884 మంది నయోదుచేసుకున్నారని వారుకూడా పూర్తిగా అవగాహన పెంచుకుని త్వరలో బిల్లులు చెల్లించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ పద్దతిలో శ్రీకాకుళం, విజయనగరం,విశాఖపట్నం,తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాలోని వినియోగదారులు ఎవరైనా బిల్లులు చెల్లించవచ్చని ఆయన తెలిపారు. బిల్లుల చెల్లింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా ఏపీఈపీడీసీఎల్ వెబ్‌సైట్‌లోని ఫీడ్‌బ్యాక్ ఫారం నింపి ఆన్‌లైన్‌లో పంపాలని ఆయన కోరారు.

To
All the Bureau Chiefs/Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam/Rajahmundry/Eluru/
Vizianagaram/Sikakulam

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

PNo: CCW/APEPDCL/Issued on Date:7-02-11